హిమాయత్‌నగర్‌లోని టీటీడీలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సత్యనారాయణ

డిసెంబర్ 9న భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు

హిమాయత్‌నగర్, నవంబర్18: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో డిసెంబర్ 9న హిమాయత్‌నగర్‌లోని బాలాజీ భవన్‌లో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహిస్తున్నట్లు పరిషత్ సహాయ కార్యనిర్వహణ అధికారి చతుర్వేదుల సత్యనారాయణ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ సోమవారం హిమాయత్‌నగర్‌లోని టీటీడీ ఆవరణలో జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 11న జరిగే గీతా జయంతిని పురస్కరించుకుని 6,7 తరగతుల విద్యార్థులు జూనియర్, 8,9 తరగతుల విద్యార్థులు సీనియర్ విభాగంగా విభజించి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 18 ఏండ్ల లోపు మొదటి గ్రూపు, 18 ఏండ్ల పైబడిన వారికి నాల్గొవ గ్రూపుగా విభజించి వీరికి సంపూర్ణ భగవద్గీతలోని 700 శ్లోకాలపై పోటీలు ఉంటాయన్నారు. ఈ నెల 23న కుత్బుల్లాపూర్‌లోని వేణుగోపాలస్వామి ఆలయం, డిసెంబర్ 7న సరూర్‌నగర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే ఈ పోటీలకు విద్యార్థులు హాజరుకావాలని సూచించారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాల కోసం 9030850336లో సంప్రదించాలన్నారు.

ఈ ఇంజినీర్ మోసగాడు

ఓఎల్ఎక్స్ వేదికగా నేరాలు

ఆరేండ్లుగా 200 మందికి టోకరా

అరెస్టు చేసిన పంజాగుట్ట పోలీసులు

వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ మోహన్ కుమార్

ఖైరతాబాద్, నవంబర్ 18: దేశంలోని ఓ ప్రముఖ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ పట్టా పొందాడు. జల్సాలు, విలాసవంతమైన జీవితం కోసం తప్పుడు మార్గాన్ని ఎంచుకున్నాడు. ఓఎల్ఎక్స్ వేదికగా నేరాలకు పాల్పడ్డాడు. గత ఆరేండ్లుగా పోలీసుల కంట్లో పడకుండా తప్పించుకొని తిరుగుతున్న ఈ అంతర్రాష్ట్ర మోసగాడిని పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేశారు. పంజాగుట్ట పీఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ మోహన్ కుమార్, ఇన్‌స్పెక్టర్ శోభన్, డీఐ శ్రావణ్ కుమార్ కలిసి వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, తిరుపతిలోని భవానీనగర్‌కు చెందిన ఎం.బాలాజీ నాయుడు అలియాస్ బాలాజీ (35) ఓ ప్రముఖ యూనివర్సిటీలో కంప్యూటర్ ఇంజినీరింగ్ పట్టాను పొందాడు. డబ్బులు సంపాదించేందుకు చెడు మార్గాన్ని ఎంచుకున్నాడు. ఇందుకు ఓఎల్ఎక్స్‌ను ఉపయోగించుకున్నాడు.

జల్సాల కోసం నేరాల బాట..

ఎవరైనా ఖరీదైన ఫోన్లను విక్రయించేందుకు ఓఎల్ఎక్స్‌లో పెడితే.. విక్రయిస్తున్న వ్యక్తితో పాటు కొనుగోలు దారుడిని అడ్డంగా మోసగించి డబ్బులు తన ఖాతాలోకి వేసుకుంటాడు. ఎవరైనా ఓఎల్ఎక్స్‌లో సెల్‌ఫోన్‌ను అమ్మకానికి పెడితే తాను కొనుగోలు చేస్తానని చెబుతాడు. సంప్రదింపులు చేసి ఫోన్‌తో పాటు దానికి సంబంధించిన పత్రాలను కాపీ చేసుకుంటాడు. తాను ఎలాగైనా కొంటున్నాను కదా.. ఓఎల్ఎక్స్‌లో నుంచి డిలీట్ చేయమని చెబుతాడు. విక్రయదారు డిలీట్ చేయగానే ఆ ఫోన్ల వివరాలను తన నంబర్ ద్వారా ఓఎల్ఎక్స్‌లో తక్కువ రేటుకు విక్రయిస్తున్నట్టు వివరాలు పెడుతాడు. ఎవరైనా ఆ ఫోన్లను కొనుగోలు చేసేందుకు ముందుకొస్తే ఫలానా చోట కలువాలని, తన సోదరుడు వచ్చి ఆ ఫోన్‌ను చూపిస్తాడని, అక్కడ ఫోన్ తీసుకొని డబ్బులు మాత్రం తన అకౌంట్‌కు బదిలీ చేయాలని చెబుతాడు. అలా తన ఖాతాలో డబ్బులు పడగానే ఉడాయిస్తాడు. 2018 నుంచి ఇప్పటి వరకు 200 మందిని మోసం చేసి లక్షలాది రూపాయలు దండుకున్నాడని ఏసీపీ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మూడు పోలీసు కమిషనరేట్లతో పాటు ఏపీలోని తిరుపతి, విజయవాడ తదితర ప్రాంతాల్లో ఈ తరహా నేరాలకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. బెంగళూరు, తిరుపతి, విజయవాడలో అరెస్టు అయ్యాడని, అతడిపై పంజాగుట్ట, మధురానగర్ పీఎస్ పరిధిలో మూడేసి చొప్పున కేసులు ఉన్నాయన్నారు. నేషనల్ సైబర్ క్రైమ్స్ రిపోర్టింగ్ పోర్టల్‌లో 23 సిమ్‌కార్డులను వినియోగించాడని, 138 మంది బాధితులు ఫిర్యాదు చేశారని, వెలుగులోకి రాని వారి సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉంటుందని ఏసీపీ చెప్పారు. మోసాల ద్వారా సంపాదించిన డబ్బును ఆన్‌లైన్ గేమ్స్‌లో పెట్టుబడిగా పెట్టి వాటిని పోగొట్టుకోవడం, సొమ్ము రాగానే జల్సాలు చేయడం అతడి ప్రవృత్తి అని తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్టు చెప్పారు. సమావేశంలో ఎస్సైలు శివశంకర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్

డ్రగ్స్ రహిత తెలంగాణ 2కే రన్ పోస్టర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి, నవంబర్18: తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 21న నెక్లెస్ రోడ్డులో నిర్వహించనున్న డ్రగ్స్ రహిత తెలంగాణ 2కే రన్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పెండెం తారక్ గౌడ్, అనిల్, అశోక్, రాజబాబు, సాయినాథ్ రెడ్డి, శ్యాం రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో కారు డ్రైవింగ్ పార్క్ చేసిన ఆటోను ఢీకొట్టిన కారు

బంజారాహిల్స్, నవంబర్ 18: మద్యం మత్తులో కారు నడిపించడంతో పాటు మితిమీరిన వేగంతో వస్తూ రోడ్డు పక్కన పార్క్ చేసిన ఆటోను ఢీకొట్టారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లాకు చెందిన గోవింద్ ఆటో డ్రైవర్. ఆదివారం తెల్లవారుజామున శ్రీనగర్ కాలనీలోని మెడ్‌ప్లస్ మెడికల్‌షాపు వద్ద ఆటోను పార్క్ చేసుకుని పక్కనే నిలబడి మరో వ్యక్తితో మాట్లాడుతున్నాడు. అదే సమయంలో అతివేగంతో వచ్చిన కారు పార్కింగ్ చేసి ఉన్న ఆటోను ఢీ కొట్టింది. అంతటితో ఆగకుండా పక్కనున్న డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో డివైడర్ ధ్వంసమైంది. ఆటో తుక్కుతుక్కయ్యింది. కారు నడిపిస్తున్న వ్యక్తి మద్యం మత్తులో ఉన్నట్టు గుర్తించిన ఆటో డ్రైవర్.. అతడిని నిలదీసేందుకు యత్నించాడు. మా కుటుంబ సభ్యులు పోలీసు శాఖలో పనిచేస్తున్నారు.. ఎక్కువగా మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కారులో మొత్తం ఐదుగురు ఉన్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని, వారంతా మద్యం సేవించి వస్తున్నట్లు అనుమానంగా ఉన్నదని పేర్కొంటూ బాధితుడు ఆదివారం రాత్రి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా బీఎన్ఎస్ 110, 324(4),5), 125, 281, 351(2)(3) రెడ్‌విత్ 49 బీఎన్ సెక్షన్లతో పాటు మోటార్ వెహికల్ యాక్ట్, పీడీపీపీ యాక్ట్ కింద కేసు దర్యాప్తు చేపట్టారు.

అగ్నిప్రమాదం - గుడిసెలు దగ్ధం

బంజారాహిల్స్,నవంబర్ 18: జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని గురుబ్రహ్మనగర్ బస్తీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. పోలీసుల కథనం ప్రకారం.. గురుబ్రహ్మనగర్ బస్తీ నివాసి అశోక్ గుడిసెలో కరెంట్ మీటర్ వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా సోమవారం ఉదయం మంటలు చెలరేగాయి. గుడిసెలో ఎవరూ లేకపోవడంతో అదుపు చేయలేదు. దీంతో కరెంట్ వైర్లు కాలుతూ వచ్చి సామగ్రికి మంటలంటుకున్నాయి. గుడిసెలో ఉన్న గ్యాస్ సిలిండర్‌పై ఉన్న రెగ్యులేటర్ కాలిపోవడంతో ఒక్కసారిగా గ్యాస్ లీకై మంటలు మరింతగా వ్యాపించాయి. పక్కనే ఉన్న రెండు గుడిసెలకు కూడా మంటలు వ్యాపించాయి. దీంతో ఒక్కసారిగా బస్తీలోని వారంతా బయటకు పరుగులు తీశారు. ఫిలింనగర్ ఫైర్ స్టేషన్ సిబ్బంది అక్కడికి వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో అశోక్ గుడిసెలోని సామగ్రి మొత్తం కాలి బూడిదవ్వగా.. మరో రెండు గుడిసెల్లోని సామగ్రి పాక్షికంగా కాలిపోయింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు విచారణ చేపట్టారు. అగ్ని ప్రమాదం ఘటన గురించి తెలుసుకున్న జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ బస్తీకి చేరుకుని బాధితులను పరామర్శించారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గురుబ్రహ్మనగర్ బస్తీలో పక్కా ఇండ్లు నిర్మించాలని, అప్పుడే బస్తీ ప్రజలు సమస్యల నుంచి బయటపడుతారని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 18: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. చాంద్రాయణగుట్ట ప్రాంతానికి చెందిన సుక్యానాయక్ (50) వ్యాపారి. సోమవారం అతడు బైక్‌పై చాంద్రాయణగుట్ట నుంచి ఆరాంఘర్ వైపు వెళ్తున్నాడు. దుర్గానగర్ ప్రాంతంలో యూ టర్న్ చేస్తుండగా.. వెనుక నుంచి వచ్చిన లారీ సుక్యానాయక్ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో సుక్యానాయక్ రోడ్డుపై పడటంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గొర్రెల పంపిణీ వాగ్దానాన్ని కాంగ్రెస్ విస్మరించింది

- గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్

చిక్కడపల్లి, నవంబర్ 18: రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం ద్వారా గొర్రెల పెంపకం వృత్తిపై ఆధారపడి లక్షలాది కుటుంబాలు జీవించాయని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన రెండో విడుత గొర్రెల పంపిణీ వాగ్దానాన్ని విస్మరించిందని మండిపడ్డారు. దళారుల ప్రమేయం లేకుండా నగదు బదిలీ ద్వారా రెండో విడుత గొర్రెల పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం అధ్యక్షుడు కిల్లె గోపాల్ అధ్యక్షతన 'గొర్రెల పెంపకందార్ల పట్ల ప్రభుత్వ వైఖరి' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గొర్రెల పెంపకం వృత్తిపై ఆధారపడి లక్షలాది కుటుంబాలు జీవిస్తున్నాయని తెలిపారు. వారికి రోజు రోజుకు వృత్తిలో ఇబ్బందులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి సాకుతో ఏడాది పాటు కాలయాపన చేసిన ప్రభుత్వం.. మూడేండ్ల కిందట కట్టిన 80 వేల మంది డీడీల డబ్బులు వాపస్ ఇచ్చిందన్నారు. దీంతో గొల్లకురుమలు ఆర్థికంగా నష్టపోయారని తెలిపారు. మరోవైపు సరిపడా నిధులు కేటాయించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా బీమా చేయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రామయ్య, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తిరుపతి యాదవ్, మాదాసి కురుమ సంఘం వ్యవస్థాపకులు డి.రంగన్న, అఖిల భారత యాదవ్ మహాసభ నాయకులు గంగి చంద్రుడు యాదవ్, గొరిగె నర్సింహ కురుమ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం ప్రధాన కార్యదర్శి రవీందర్

లక్ష్మీగూడలో పేలుడు కలకలం

దేవాలయం ఆవరణలో పేలుడు.. పూజారికి గాయాలు

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 18: దేవాలయం ఆవరణలో గడ్డి, చెత్తను తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు గుర్తు తెలియని ఓ పరికరం పేలడంతో పూజారికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఘటనా స్థలాన్ని రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్.శ్రీనివాస్, ఏసీపీ టి.శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్ పరిశీలించి, వివరాలను తెలుసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. లక్ష్మీగూడలో శ్రీశ్రీయాదే మాత మందిరం ఉన్నది. అక్కడ సుగుణా రాం పూజారిగా ఉన్నారు. దేవాలయం ఆవరణలో ఉన్న గడ్డి, చెత్తను పారతో చదును చేస్తుండగా.. అక స్మాత్తుగా ఓ పరికరం పేలింది. ఈ ఘటనలో పూజారికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు క్లూస్ టీమ్‌ను రప్పించి తనిఖీ చేయించారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

131ఈవీ వాహనాలపై రూ.25.15 లక్షల పన్ను మినహాయింపు

హైదరాబాద్ జేటీసీ రమేశ్ వెల్లడి



సిటీబ్యూరో, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ జిల్లాలో సోమవారం 131 ఎలక్ట్రిక్ వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. ఈ వాహనాల రోడ్డు ట్యాక్స్ 24.69 లక్షలు, రిజిస్ట్రేషన్ ఫీజు 46,300 ఉంటుంది. కాగా, ప్రభుత్వం తీసుకొచ్చిన మినహాయింపు విధానంలో ఎలక్ట్రిక్ వాహనాలకు రోడ్డు ట్యాక్సీ, రిజిస్ట్రేషన్ ఫీజు ఉండదు. దీంతో ఆ వాహనాలకు సంబంధించి మొత్తం రూ.25.15 లక్షల పన్ను మినహాయింపు లభించింది. ఇందులో ఆటో రిక్షాలు 3, గూడ్స్ క్యారేజి 1, మోటార్ కార్లు 6, మోటార్ సైకిల్స్ 121 ఉన్నాయని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సి. రమేశ్ తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు పెరిగి కాలుష్య రహిత నగరంగా మార్చడానికి వాహనదారులు ముందుకొచ్చేలా ఈవీ వాహనాలపై మినహాయింపు ఇస్తున్నట్టు వివరించారు.

చాదర్‌ఘాట్‌లో కల్తీ వెల్లుల్లి పేస్ట్ తయారీ

కేంద్రంపై ఫుడ్ సేఫ్టీ, టాస్క్ ఫోర్స్ అధికారుల దాడి

మూసానగర్ వినాయక్ వీధిలో ఉన్న కల్తీ వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రంలో పదార్థాలను పరిశీలిస్తున్న ఫుడ్ సేఫ్టీ, టాస్క్‌ఫోర్స్ అధికారులు

మలక్‌పేట, నవంబర్ 18: చాదర్‌ఘాట్ పరిధిలోని మూసానగర్ వినాయక్ వీధిలో ఉన్న కల్తీ వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రంపై ఫుడ్ సేఫ్టీ అధికారి శృతి, ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సైదాబాబు ఆధ్వర్యంలో సోమవారం దాడిచేసి కుళ్లిపోయిన ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు మహిళలను అరెస్ట్‌చేసి, నిర్వాహకుడిని అదుపులోకి తీసుకొని టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి తరలించారు. బేగంబజార్ కేంద్రంగా నడుస్తున్న ఈ కల్తీ వెల్లులి పేస్ట్ తయారీ, మార్కెటింగ్ రాకెట్‌ను ఛేదించేందుకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. కల్తీ వెల్లుల్లి పేస్ట్ తయారీకి వాడే ముడి పదార్థాలను చూసి అధికారులు నివ్వెరపోయారు. కుళ్లిపోయి కంపుకొడుతున్న వెల్లుల్లి బస్తాలు దర్శనమిచ్చాయి. అక్కడ యాసిడ్‌ను కూడా వాడుతున్నట్లు గుర్తించారు. పేస్ట్‌లో అల్లానికి బదులుగా అల్లం ఫ్లేవర్ కోసం, ఇతరత్రా పదార్థాలు, ఎక్కువకాలం నిలువ ఉండేందుకు ఎసిటిక్ యాసిడ్‌ను వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. పేస్ట్ తయారీ విధానమంతా ఒకేచోట కాకుండా వేర్వేరు ప్రదేశాల్లో చేస్తున్నారని, పొట్టు తొలగించిన వెల్లుల్లి రబ్బలను బేగంబజార్‌కు తరలించి అక్కడ పేస్ట్‌ను తయారు చేసి మార్కెట్‌లోకి సరఫరా చేస్తున్నారని అధికారులు తెలిపారు.

తాగిన మైకంలో ఏఎస్ఐపై దాడి

అబిడ్స్, నవంబర్ 18 : తాగిన మైకంలో ఓ వ్యక్తి ఏఎస్ఐపై దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాబాబాలక్‌దాస్ మఠ్ ప్రాంతంలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ మహేశ్‌గౌడ్ కథనం ప్రకారం.. అప్పర్ ధూల్‌పేట సమీపంలోని బాబా బాలక్‌దాస్ మఠ్ ప్రాంతానికి చెందిన చోటూ సింగ్ (26) శనివారం అర్ధరాత్రి తాగిన మైకంలో రాజాసింగ్‌తో గొడవకు దిగాడు. ఇంతలోనే రాజాసింగ్ కుమారులైన సిద్దాంత్, అరుణ్‌సింగ్ అడ్డుకునే ప్రయత్నం చేయగా.. ఇంట్లోకి వెళ్లి కొబ్బరిబోండం కట్ చేసే కత్తి తీసుకొచ్చి దాడి చేశాడు. స్థానికులు 100 నంబర్‌కు డయల్ చేయగా.. సమాచారం అందుకున్న ఏఎస్ఐ శ్రీనివాస్ అక్కడికి చేరుకున్నాడు. చోటూ సింగ్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించే క్రమంలో ఏఎస్ఐ ముఖంపై కొట్టాడు. విషయం తెలుసుకున్న ఇతర పోలీసులు అక్కడికి చేరుకుని నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఐ రాజు దర్యాప్తు చేస్తున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ శాఖ (కోడ్-05172)

2వ అంతస్తు, TSRTC బిల్డింగ్ కమ్యూటర్స్ అమినిటీ సెంటర్, బస్ టర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500 095. టీఎస్. ఇ-మెయిల్ : sbi.05172@sbi.co.in

స్థిరాస్తి అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే, సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకున్న దిగువ వివరించిన స్థిరాస్తులు **శ్రీ నాగరాజ్ గౌడ్ కాటగొని తండ్రి స్వర్గీయ కెకె గౌడ్ (ఫార్మ్ మెసర్స్ ఓం శ్రీ వెంకటనామేశ్వర ప్రేలం ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్) మరియు ఇతర ప్రమోటర్స్/గ్యారంటార్స్: 1. శ్రీ రమేష్ బాబు కోట, 2. శ్రీ వెంకటేషులు ఆదోని, 3. శ్రీ సురకంటి గంగా రెడ్డి, 4. శ్రీమతి విద్యుల్లత గుంత** వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి **16-11-2024 నాటికి రూ. 1,77,41,810/- (ఒక కోటీ డెబ్భై ఏడు లక్షల నలబై ఒక్క వేల ఎనిమిది వందల పది రూపాయలు మాత్రమే)** మరియు 17-11-2024 నుండి అనుషంగిక ఖర్చులు, వ్యయాలు మరియు చార్జీలతో సహా కాంట్రాక్ట్ రేట్ ప్రకారం భవిష్యత్ వడ్డీ మరియు మీ లోన్ అకౌంట్‌కు సంబంధించి అయిన ఇతర అనుషంగిక ఖర్చులతో సహా రాబట్టుకొనుట కొరకు **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా''** మరియు **''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన **18-12-2024**న విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయడమైనది.

రిజర్వు ధర: రూ. 60,00,000/- (అరవై లక్షల రూపాయలు మాత్రమే) మరియు బయానా: రూ. 6,00,000/- (ఆరు లక్షల రూపాయలు మాత్రమే).

ఏవేని తెలిసిన తాకట్టు రుణభారాలతో స్థిరాస్తి సంక్షిప్త వివరణ

ఆస్తి నాగరాజ్ గౌడ్ కాటగొని (హామీదారు/ సంస్థ MD)కి చెందినది:

సబ్-రిజిస్ట్రార్ చంపాపేట్ వద్ద **సేల్‌డీడ్ నెం. 2064 ఆఫ్ 2007, తేది: 07-02-2007** ప్రకారం **నాగరాజ్ గౌడ్ కాటగొని తండ్రి కెకె గౌడ్** పేరున రిజిస్టర్ అయిన, తెలంగాణ (సెమి అర్బన్), రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్, అల్మాస్‌గూడ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, న్యూ మధురాపురి కాలనీ వద్ద గల, రోడ్ నెం. 1, సర్వే నెం. 51, ప్లాట్ నెం. 119పై ఇల్లు యావత్తు, మొత్తం విస్తీర్ణం 156.47 చ.గజాలు, 1165 చ.అ. మరియు మొత్తం భూమి, **సరిహద్దులు: ఆస్తి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 120, **దక్షిణం:** ప్లాట్ నెం. 118, **తూర్పు:** ప్లాట్ నెం. 125, **పడమర:** 25' వెడల్పు రోడ్.

రిజర్వు ధర : రూ. 60,00,000/-, బయానా : రూ. 6,00,000/-, బయానా చివరి తేది : 17-12-2024
బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-, వేలం తేది : 18-12-2024
వేలం సమయం : మ॥ 02.00 గం. నుండి మ॥ 03.00 గం. వరకు, ఆస్తి ఐడి : SBIN200033578202

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు: లేవు

కాగోరు బిడ్డరులందరికీ తెలియజేయునది:

a) పై ఆస్తి ఇ-వేలంలో పాల్గొనుటకు వేలం తేదీకి ముందుగా **https://ebkray.in->Bidders Registration** లేదా బ్రౌజర్‌లో టైపు చేయుట ద్వారా కాగోరు బిడ్డర్లు తమకు తాము నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

b) నిర్వహించబడే వేలం కొరకు ప్రాసెస్ విధానం తెలుసుకొనుటకు **"Buyer Guide for Login & Registration"** సెక్షన్‌లో ఏర్పాటు చేయబడిన వీడియోలు డౌన్‌లోడ్ చేసుకొనుటకు కాగోరు కొనుగోలుదారులకు సూచించడమైనది.

c) అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **URL: https://ebkray.in>** లో ఏర్పాటు చేసిన లింక్‌ను దర్శించి, వేలం తేదీని **ALL** అని, బ్యాంక్‌ను **SBI BANK** అని సెలెక్ట్ చేసి, నియమ నిబంధనలను యాక్సెప్ట్ చేసి ఆస్తిని సెర్చ్ చేయాలి.

తదుపరి వివరాల కొరకు **17-12-2024**న సా॥ **5.00 గం.లోగా** ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఏదేని పనిరోజున దిగువ అధికారులను సంప్రదించగలరు:

1) శ్రీమతి శౌరి ప్రభు దాసరి, అధీకృత అధికారి మరియు చీఫ్ మేనేజర్: మొబైల్ నెం. 7022155913,
2) శ్రీ కట్ట గోవింద్ రాజు, మేనేజర్: మొబైల్ నెం. 6304516356.

తేది: 16-11-2024, ప్రదేశం: హైదరాబాద్ **సం/- అధీకృత అధికారి, SBI, SARB, కోఠి.**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★**చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ** కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. **NT-335868**

VEHICLE FOR SALE

★**M/s IndusInd Bank Ltd. Vehicle** for Sale as is where condition through Open Auction Construction Equipment JCB BHL - TS15FL2125, TS15FG9587 and Tata Ex-200-2016-S20022397. Ph: 9959454269. **NT-338962**

GOLD FINANCE

★**మీ బంగారం బ్యాంకుల్లోగానీ,** మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. **NT-336601**

★**SLNS Jewellary Work: అన్ని** బ్యాంకులు మరియు Pvt. Finance కంపెనీలలోని మీ Gold విడిపించి, ప్రస్తుత మార్కెట్ ధరకు కొనబడును. Ph: 6309617426. **NT-339397**

E-BIKE BUSINESS

★**ప్రతిరోజూ రూ. 3,000/- నుండి రూ. 50,000/-** సంపాదించే సువర్ణావకాశం... 100% రియల్... నిజాయితీగా, చట్టబద్ధంగా... *మనం సంపాదిస్తూ 10 మందికి ఉపాధి కల్పిద్దాం*. సంప్ర: 9030769178. **NT-339322**

OLD AGE HOME

★**వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు,** లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. **NT-339312**

PLOT FOR SALE

★**నాగార్జున సాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం. రూ.** 8,990/-, DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 500 గ్రా. సిల్వర్ ఫ్రీ. ఫోన్: 9014297729. **NT-339388**

FLAT FOR SALE



★**Kukatpally Prgt Ngr Hi-Rise 36 Floors 2BHK Flats 53L, 3 BHK 69L.** ECIL Kapra indp house Gated G+2 120 Sq.yds. RS. 1.75 Cr. Rents 40K. Chegunta Plots Rs. 24L, Narketpally Plot 100 yds. 6L, Janagam Yerragollaphad 605 yds. Farm Land R